క్లుప్తంగా

ఘనంగా మిలాద్-ఉన్-నబి

దిల్‌సుఖ్‌నగర్: మహమ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా మలక్‌పేట జోన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ముస్లింలు మిలాద్-ఉన్-నబి పర్వదినాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. దిల్‌సుఖ్ నగర్, ఆర్‌కేపురం, మలక్‌పేట, సరూర్‌నగర్, కుర్మగూడ, అక్బర్‌బాగ్, అజంపుర తదితర ప్రాంతాల్లోని ఈద్గాలు, మసీదుల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మిలాద్-ఉన్-నబి సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, మైనారిటీ సంక్షేమ సంఘాల నాయకులు ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్‌టీఆర్‌నగర్, సైదాబాద్, మాదన్నపేట, మలక్‌పేట, అజంపురా తదితర ప్రాంతాల్లో పోలీసులు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, ఇతర బలగాలతో పటిష్ట బందోబస్తు చేశారు.

అక్రమంగా మద్యం విక్రయం.. ఐదుగురి అరెస్టు

హస్తినాపురం: గణేశ్ నిమజ్జనం రోజు అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఐదుగురిని వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ జలేంధర్‌రెడ్డి కథనం ప్రకారం ... ఇంజాపూర్‌లోని భవాని ఎన్‌క్లేవ్ కాలనీ చెందిన కొత్త రంగయ్య , అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లక్ష్మీనగర్‌కాలనీకి చెందిన బనావత్ చందు, హయత్‌నగర్ వాసి కరంటోతు జమున, ఆటోనగర్‌కు చెందిన కె. సోనా , అబ్దుల్లాపూర్ మండలం ఇందిరమ్మ కాలనీకి చెందిన కొర్ర పద్మగురువారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వారిని అరెస్ట్ చేసి లక్ష రూపాయల విలువచేసే అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఎల్బీనగర్ పరిధిలో.. నలుగురి పట్టివేత

నాగోలు: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న నలుగురి ఎల్బీనగర్ పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... మన్సూరాబాద్, మధురానగర్ నివాసి బత్తుల యశోద గురువారం అక్రమంగా మద్యం విక్రయిస్తోంది. పోలీసులు ఆమె ఇంటి పై దాడి చేసి రూ.13,500 వేల విలువైన 160 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, మన్సూరాబాద్ , సరస్వతీనగర్ కాలనీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కంబాల చిరంజీవిరెడ్డిని అరెస్టు చేసి రూ. 8, 420 విలువైన 25 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బీనగర్‌లోని సిరినగర్ కాలనీలో రమావత్ శంకర్ మద్యం బాటిళ్లు విక్రయిస్తుండగా, రూ.10 వేల విలువైన 61 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బీనగర్ ఆర్టీసీ కాలనీలో వరంగల్‌కు చెందిన జాతోత్ పుల్సింగ్ అక్కడి నుంచి మద్యం బాటిళ్లను అక్రమంగా తీసుకొచ్చి విక్రయిస్తున్నాడు.పోలీసులు అతని వద్ద నుంచి రూ.15, 220 వేల విలువైన 114 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

నిమజ్జన వేళ.. ఆనందహేల !

- గంగ ఒడికి చేరిన గణపయ్య
- సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్ వద్ద ప్రశాంతంగా నిమజ్జనం
- భారీగా తరలివచ్చిన భక్తులు, సందర్శకులు


నిమజ్జనాన్ని వీక్షిస్తున్న భక్తులు

గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరూర్‌నగర్ మినీట్యాంక్‌బండ్ పై నిమజ్జన కార్యక్రమం గురువారం ప్రశాంతంగా జరిగింది. భక్తులు,నిమజ్జనం తిలకించేందుకు వచ్చని సందర్శకులతో సరూర్‌నగర్ కట్టపై ఇసుక వేస్తే రాలనంతగా జనసందోహం కనిపించింది. మండపాల నిర్వాహకులు వన్ ఎంట్రీ - వన్ ఎగ్జిట్ విధానంలో వివిధ ఆకృతుల్లో ఉన్న గణపతి ప్రతిమలను నిమజ్జనానికి తీసుకొచ్చారు. ఉదయం మందకొడిగా సాగిన కార్యక్రమం.. రాత్రి 7 గంటల తర్వాత భారీ సంఖ్యలో గణనాథులు తరలి రావడంతో ఊపందుకుంది. ఎనిమిది క్రేన్ల సహాయంతో నిమజ్జనం చేశారు. పోలీసులు, జీహెచ్ఎంసీ, ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేయడంతో నిమజ్జనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదు. – చైతన్యపురి


సరూర్‌నగర్ మినీ ట్యాంక్ బండ్‌లో గణనాథుని నిమజ్జన దృశ్యం


నిమజ్జనానికి తరలి వస్తున్న గణేశుడు


నిమజ్జనానికి తరలి వెళ్తున్న క్రికెట్ క్లబ్ గణేశుడు


చైతన్యపురి గణనాథుని ఊరేగింపులో నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


కర్మన్‌ఘాట్‌లో రహదారిపై కోలాటమాడుతున్న మహిళలు


కమలానగర్ లో 36 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని గురువారం రాత్రి అక్కడే నిమజ్జనం చేస్తున్న దృశ్యం

అంబరాన్నంటిన సంబురం..

దిల్‌సుఖ్‌నగర్: 'జైబోలో గణేశ్ మహారాజ్‌కీ జై..గణపతిబప్పా మోరియా'.. నినాదాలతో రహదారులు మార్మోగాయి. నిమజ్జనానికి తరలివెళ్తున్న గణేశుడి విగ్రహాలు.. భారీ భక్త సందోహంతో రోడ్లన్నీ కిక్కిరిశాయి. గురువారం గణపతి నిమజ్జన సంబురాలు అంబరా అంబరాన్నంటాయి. ఎల్బీనగర్, మలక్‌పేట నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన మండపాల్లో నవరాత్రులు విశేష పూజలందుకున్న వినాయకుడి విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు సరూర్‌నగర్‌లోని మినీ ట్యాంక్ బండ్‌తో పాటు హుస్సేన్ సాగర్‌కు పూలతో అందంగా అలంకరించిన ఆటోలు, లారీలు, డీసీఎంలు, బైక్‌లు తదితర వాహనాలపై తరలించారు.


కొత్తపేటలో చౌరస్తాలో .. స్వాగతం పలుకున్న దేప భాస్కర్‌రెడ్డి తదితరులు

ఘనంగా స్వాగతం..

మలక్‌పేట జోన్ పరిధిలో నిమజ్జనానికి వచ్చే భక్తులకు, గణనాథులకు స్వాగతం పలికేందుకు కొత్తపేట చౌరస్తాలో వివిధ కమిటీల ఆధ్వర్యంలో భారీగా స్వాగత వేదికలను ఏర్పాటు చేశారు. కొత్తపేట చౌరస్తా, దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, మలక్‌పేట తదితర ప్రాంతాల్లో నిమజ్జన కమిటీల ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదాలు, నీరు అందిస్తూ నిమజ్జనానికి వెళ్తున్న వినాయక విగ్రహాలపై పూల వర్షం కురిపించారు.


డాన్స్‌లతో సందడి చేస్తున్న యువత


కొత్తపేటలో స్వాగత వేదిక ముందు.. మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్

పెద్ద చెరువు కొలనులో...

మన్సూరాబాద్: పెద్దచెరువులోని నిమజ్జన కొలను వద్ద వినాయక నిమజ్జనాల సందడి నెలకొంది. గురువారం ఒక్కరోజే సుమారు 50పైగా విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన కొలను వద్ద జీహెచ్ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి డీజేను ఏర్పాటు చేసి భక్తులో ఉత్సాహం నింపారు.


మన్సూరాబాద్ పెద్దచెరువు నిమజ్జన కొలను వద్ద.. భక్తుల కోలాహలం


బీఎన్‌రెడ్డినగర్ జే.బీ ఇన్ఫ్రా గ్రూప్ కార్యాలయంలో గణపతి పెద్ద లడ్డూను రూ. 4.81 లక్షలకు దక్కించుకున్న సంస్థ జీఎం సాయికుమార్, చిన్న లడ్డూను రూ. 3.40 లక్షలకు దక్కించుకున్న ఈడీ నీలకంఠం సురేందర్.


చంపాపేటలో క్రికెట్ క్లబ్ గణపతి లడ్డూను రూ. 3 లక్షల 15 వేల 116 కు దక్కించుకున్న తండ్రీకొడుకులు ఆర్. ప్రతాప్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి.

హోరాహోరీగా గణేశ్ లడ్డూల వేలం

ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలోని ప్రతిష్ఠించిన వినాయక మండపాల వద్ద గణేశ్ లడ్డూల వేలం పాటలు గురువారం హోరాహోరీగా జరిగాయి. లడ్డూ ప్రసాదాన్ని కైవసం చేసుకొనేందుకు పలువురు భక్తులు వేలంలో పాల్గొని పోటా పోటీగా పాట పాడారు.

- మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధిలోని వినాయకనగర్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను సుర్వీ వెంకటేష్‌గౌడ్ రూ.2.20లక్షలకు, సహారాస్టేట్స్‌కాలనీలో ఏర్పాటు చేసిన లడ్డూను భువనేశ్వరీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత ఆనందస్వామి రూ.1.62లక్షలకు వేలం పాటలో దక్కించుకున్నాడు.
- మన్సూరాబాద్ విజయశ్రీకాలనీ సంక్షేమ సంఘం..లడ్డూను బుర్రి రమణారెడ్డి –సంధ్య దంపతులు రూ.83,116 లకు సొంతం చేసుకున్నారు. అలాగే కలశంను గూడూరు నర్సిరెడ్డి–కళమ్మ దంపతులు రూ.36,116లకు దక్కించుకున్నారు.
- మన్సూరాబాద్ చంద్రపురికాలనీ సంక్షేమ సంఘం గణేశ్ లడ్డూను ఎర్ర నర్సింహారెడ్డి దంపతులు రూ.1.16 లక్షలకు దక్కించుకున్నారు.
- సైదాబాద్ డివిజన్ పూలసబస్తీలో జైభవానీ యూత్ అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ మండపంలోని లడ్డూను రూ. 51 వేలకు బీఆర్ఎస్ నాయకుడు బీఎస్ రాజు, ఏపీఏయూ కాలనీలోని లడ్డూను డాక్టర్ ప్రత్యూష రూ. లక్షకు సొంతం చేసుకున్నారు. త్రివేణినగర్ కాలనీలోని లడ్డూను రూ. 43 వేలకు చీకోటి శ్రవణ్‌కుమార్ దక్కించుకున్నారు.
- ఓల్డ్‌మలక్‌పేటలోని ఛత్రపతి శివాజీ యూత్ అసోసియేషన్ మండపంలోని లడ్డూను ప్రవీణ్ అనే భక్తుడు రూ. 41 వేలకు వేలంలో కైవసం చేసుకున్నాడు.
- వనస్థలిపురం ప్రశాంత్‌నగర్ శ్రీ కనకదుర్గా ఆలయం ప్రాంగణంలో లడ్డూను రూ. 1.55 లక్షలకు కొత్త సంజీవరావు, బండ్లగూడ కేతన అవెన్యూ కాలనీలో పవన్‌కుమార్, దీప్తి దంపతులు రూ. రూ. 1.20 లక్షలకు లడ్డూలను దక్కించుకున్నారు.


శారదానగర్‌లో లక్కీ డ్రాలో లడ్డూను దక్కించుకున్న ప్రదీప్ కుమార్, మాధవి దంపతులు

- చంపాపేట మారుతీనగర్ సంక్షేమ సంఘం లడ్డూను రూ. 2.66 లక్షలకు సుధాకర్‌రెడ్డి, రోడ్ నెం.2లోని లడ్డూను నవీన్‌గౌడ్ రూ. 1.84 లక్షలకు, రోడ్ నెం.6లోని లడ్డూను రూ. 1.10 లక్షలకు మాణిక్యరెడ్డి సొంతం చేసుకున్నారు.
- బీఎన్‌రెడ్డినగర్ గాయత్రినగర్ ఫేజ్–4లో లడ్డూను ఐ.గిరీష్ రూ. 80 వేల 116 లకు, సాగర్ కాంప్లెక్స్ ఫేజ్–2 లో లడ్డూను పైళ్ల చంద్రశేఖర్‌రెడ్డి రూ. 77 వేల 777లకు, సౌభాగ్యనగర్‌లో రూ. 67 వేలకు డాక్టర్ రాం రాథోడ్ కైవసం చేసుకున్నారు.